




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- నీవు కొలిచే **దైవం** 99 పైసలు.
  కొలిచే **నీవు** 1 పైస.
  ఇద్దరూ కలిస్తేనే "**అసలు దైవం**".

- నేనున్న చోట **సాకారంగా** ఉన్నాను,
  నేను లేని చోట **నిరాకారంగా** ఉన్నాను.
  నేను **సర్వదా** ఉన్నాను; **సర్వత్రా** ఉన్నాను; **సర్వమై** ఉన్నాను.

- నేను స్వతంత్రుడినా? అస్వతంత్రుడినా? అని నిన్ను నీవు ముందు **ప్రశ్నించుకో**.
  నీవు అస్వతంత్రుడివే అయితే, '**కర్త భగవంతుడు**' అని స్థిమితంగా ఉండు.
  నీవు స్వతంత్రుడివే అయితే, 'నా కర్మకు నేనే బాధ్యుణ్ణి' అని అనుకుని **ప్రశాంతంగా** ఉండు.

- వ్యక్తి విషయంలో
  - **వ్యక్తిని** ప్రస్తావిస్తాం, వ్యక్తి ధరించిన **వస్త్రాలను** విస్మరిస్తాం.

  ఆత్మ విషయంలో మాత్రం
  - ఆత్మ ధరించిన **వస్త్రాన్ని** (వ్యక్తిని) ప్రస్తావిస్తాం, **ఆత్మను** విస్మరిస్తున్నాం.